# Biblical Foundations For Freedom

*Releasing God's Life-changing Truth To A New Generation*




ఆయన మిమ్మును గూర్చి చింతించుచున్నాడు గనుక మీ చింత యావత్తు ఆయన మీద వేయుడి (1 పేతురు 5:7)

# "ఆందోళనలను" అధిగమించుట

## సమాధానము వెదుకుట - దేవుణ్ణి కనుగొనుట

Rev. Paul J. Bucknell U.S.A.


Biblical Foundations For Freedom
Releasing God's Life-changing Truth To A New Generation
మంచితనం
వినయం
నీతి
శిష్యత్వం
క్రమ
విశ్వాసం
హృదయశుద్ధి
Rev. Paul Bucknell U.S.A.




దేవుడు

ఒక వ్యక్తిని తాకినప్పుడు అతడు

# దైవ జనుడు

| అంశములు | అనువాదికులు |
|---|---|
| శిష్యత్వం | గోపికృష్ణ.డి |
| నీతి | బెంజమన్.వై |
| వినయం | ప్రేమానందం.పి |
| కృప | స్టీఫెన్ పాల్సన్.జి |
| విశ్వాసం | యబ్బోజు చౌదరి.పి |
| మంచితనం | ప్రేమానందం.పి |
| ప్రేమ | బెంజమన్.వై |
| హృదయశుద్ధి | గోపికృష్ణ.డి |

*This material is originally written and published in English by :*

**Rev.Bucknell,**

*Biblical Foundations for Freedom, U.S.A.*

*Transolated with permission into Telugu by :*

**Pastor G. Stephen Paulson,**

*Life Shine Ministeries, India.*

*Curtesy : Jacob Bondili, Gopi Krishna.D, Benzman.Y, Premanandam .P, Stephen Paulson.G, Yabboju Chowdary.P,*

© 2004

# శిష్యత్వం మరియు పాపం

THE GODLY MAN

When God touches a man's life

దేవుడు

ఒక వ్యక్తిని తాకినప్పుడు అతడు

# దైవ జనుడు

## విషయసూచిక


శిష్యరికపు నైపుణ్యత - పరిశీలన

శిష్యరికమునకు వివరణ

శిష్యరికపు భావనలు

శిష్యరికమును రూపొందించువారు

స్వతంత్రత మరియు శిష్యరికము

పాపపు మరియు సాంప్రదాయ స్థితులు

న్యాయిధిపతుల గ్రంథం

ఆత్మ ఆధారిత బోధ

దేవుని వాక్యము వైపు తిరుగుట

దేవుని వాక్యమును సంబంధీకరించుట



రచయిత :

రెవ. పాల్ బక్నెల్ USA

అనువాదకులు :

డి. గోపికృష్ణ

విజయనగరం

# శిష్యరికపు నైపుణ్యతలు - పరిశీలన

## శిష్యరికం అనగా నేమి ?

నేను శిష్యరికం అనగా నేమి అనే ప్రశ్నను ఎదుర్కొనుటను జ్ఞాపకం తెచ్చుకుంటున్నాను. ఒక దినం తైవాన్ అనే చిన్న నగరములోనుండి ఒక యవ్వనస్తుడు ప్రభువును తెలుసుకున్నాడు. అతని పేరు ఫెయినెక్స్ మౌంటైన్ (నిజానికి ఆ నగరంలో పర్వతం లేదు). కొన్ని నెలలుగా మేము నూతన సంఘాన్ని ప్రారంభించాము. మరియు నేను ఈ నూతన క్రైస్తవునికి శిష్యరికమును సరియైన రీతిలో శిక్షణనివ్వాలని అనుకున్నాను. కాని దాని కొరకు అతనికి ప్రత్యేకమైన కార్యక్రమము నిర్వహించబడలేనందువలన (మత్త 28:18-20ను) జ్ఞాపకము చేసుకుని యేసుప్రభువు శిష్యులను తయారుచేయుట వారికప్పగించిన పనిని గురించి ఆలోచించుట మొదలుపెట్టితిని. దీన్ని ఎలాగు చేయాలని నన్ను నేను ప్రశ్నించుకుంటిని. నిజానికి ఈ ప్రశ్నను చాలా దినాలు క్రితం కొత్తగా క్రైస్తవుడిని అయినప్పుడు మరియు తరువాత బైబిల్ స్కూల్‌నందు ఎదుర్కొనాలి కాని ఎదుర్కొనలేదు. ఎవరు దీని గురించి చర్చించను లేదు. చాలా మంది శిష్యరికపు విధులను చెప్పగా వింటిని. కాని దానిని ఎలాగు చేయవలెనో ఎవరు వివరించలేదు. అప్పటి నుండి ఈ ప్రశ్నకొరకు ఆలోచించాను.

## శిష్యరికమున ఐదువిరుద్ధ భావములు :

- **సంఘ కార్యక్రమములు జరిగినపుడు హాజరగుటయే శిష్యరికం.** నిజానికి సంఘ కార్యక్రమములో మంచి బోధ ఉంటుంది గాని అది తరచుగా సాధారణంగా ఉంటుంది. మరియు సమయానుకూలము కానిదై ఉంటుంది.
- **శిష్యరికం కేవలం సంభవించును.** నిజానికి మనం విభిన్నమైన సంస్కృతిని అనుసరించి మరియు క్రీస్తు మార్గములను ఇతరులకు వ్యక్తిగతంగా మరియు ప్రేమతో తెలియజేయవలెను.
- **శిష్యరికము అనేది నూతన క్రైస్తవులకు మాత్రమే అనేది ఒక విరుద్ధ భావన.** నిజానికి శిష్యరికం అనేది మన జీవితాంతం జరగవలసిన ఒక ప్రక్రియ
- **శిష్యరికం అనేది ఒక కార్యక్రమము.** నిజానికి శిష్యరికం అనేది ఒక జీవిత విధానం. మనం దేవుని శిష్యులము మరియు క్రైస్తవ జీవితము ద్వారా ఆయనను తెలుసుకొని ఆయనలాగే జీవించుటకు మనలను పిలువబడినాము.
- **శిష్యరికము అనేది మన జీవితంలో కొంతవరకు మాత్రమే పరిమితమైనది.** నిజానికి క్రీస్తు మనకు తల్లిదండ్రుల బాధ్యతలనుండి ఆర్థిక విషయాలతో వ్యవహరించడంతో సహా జీవితములో ప్రతీ ఒక్క విషయంలో మనకు బోధించాలని అనుకొనుచున్నాము.

నిజమైన శిష్యరికం అనేది క్రీస్తుయొక్క బోధనలు గ్రహించి వాటిని జీవితంలో ఆచరణలో పెట్టవలెను. ఎట్లనగా క్రీస్తు ఎలాగు జీవించెనో మనము కూడా అలాగు జీవింవలెను. మనము కేవలము జ్ఞానము, సంప్రదాయము, నిశ్చయత, విశ్వాసము కలిగియుండుటయందే సంతృప్తి చెందకూడదుకాని వాటిని బోధించే ముందు మనము అలాగు జీవించాలి. ఒక నూతన విద్యార్థికి మరియు ఒక శిష్యునికి మధ్య చాలా వ్యత్యాసము ఉన్నది.

## శిష్యరికపు ప్రాముఖ్యతలు - మనకు నిజముగా అవసరమై ఉంటున్నదా?

ఒక మంచి శిష్యరికపు ప్రాముఖ్యతల సమ్మేళనము ముఖ్యమై అభిప్రాయము కాదు. మనము ప్రతి క్రైస్తవునియందు సరియైన జ్ఞానసముపార్జన కలిగియుండుటలో ఆసక్తి కలిగియుంటే మెళకువలు మరియు భక్తి ఇతరులకు శిక్షణ ఇవ్వగలం. ఇతరులను శిష్యులుగా మరియు క్రీస్తు సారూప్యములోనికి మార్చుటకు ఎవరు ఎక్కువగా పని కలిగియుంటారో వారు నిజమైన శిష్యులు.

ఒక అభిప్రాయాన్ని ఇతరులకు అందజేయడానకి కొన్ని ప్రాముఖ్యతలు అవసరమై ఉండును. ఈ ప్రాముఖ్యతలు సత్యాన్ని తప్పుదారి పట్టకుండునట్లు కావలసిన జాగ్రత్త లేదా రక్షణ కలిగిస్తాయి. అతి ముఖ్యమైన శిష్యరికపు ప్రాముఖ్యతలు ఎదుర్కొనవలసిన కొన్ని ముఖ్యమైన ప్రశ్నలు అడుగుటకు కారణమవుతాయి. నాయకులుగా మనము అంత్యదినాలలో ఎటువంటి శిష్యులను అరుదుగా చూడాలని అనుకుంటున్నాము. పిల్లల ప్రవర్తన తల్లిదండ్రులకు నచ్చని విధముగా, సరియైన రీతిలో ప్రవర్తించని క్రైస్తవులచే మనము ఆటంకపరచబడవచ్చు. కానీ ఈక్రైస్తవులకు శిష్యరికం ఇచ్చుటకు మనము బాధ్యులమని ఆలోచించామా? చాలామంది తల్లిదండ్రులు సమాజంలో తమ పిల్లల తప్పులను నిందిస్తారు. వాక్యము తల్లిదండ్రుల బాధ్యతను ఎత్తిచూపిస్తుంది. అదే విషయం శిష్యరికంలో కూడా జరుగుతుంది.

దేవుని సత్యమును వ్యక్తిగతముగా విశ్వాసుల జీవితములో వేరువేరు విషయాలను అందజేయుటకు ఇచ్చే అవకాశాలను శిష్యరికపు ప్రాముఖ్యతలు అంటారు. మన గురి ఇతర జీవితాలతో పంచుకొనుటే దానితోపాటు వారు మరింత క్రీస్తు సారూప్యం పొందుటకు పట్టుదల జ్ఞానం పొందుతారు.

**వేరొక వ్యక్తిని శిష్యులుగా చేయుటకు అడగవలసిన ముఖ్యప్రశ్నలు :-**

మిమ్ములను తల్లిదండ్రులు శిష్యులుగా, సేవకులుగా లేదా స్నేహితునిగా ప్రపంచమంతట జరుగుచున్న దేవుని గొప్ప శిష్యరికపు కార్యక్రమములో ఉత్సాహపూరితమైన పాత్ర వహించుటకు ఈ దశలో ప్రోత్సహించుచున్నారు. మిమ్ములను ఆలోచింపచేయుటకు కొన్ని ప్రశ్నలు వేయబడుచున్నవి.

1. ఏఏ విషయాలలో ఒక శిష్యుడు ఎదుగుటకు మనము సహకరించుచున్నాము.
2. ఒక వ్యక్తి ఆయా విషయాలలో ఎదుగుటకు అతని ఇష్టం ఎంతవరకు అవసరమైనయున్నది. అతడు నీకు ఏ అభిరుచిని చూపించాడు.
3. నీవు ఈ విషయాలలో ఎంతవరకు ఎదిగావు? దేవుడు నీకు ఏమి బోధించాడు, ఎలా బోధించాడు.
4. ఆయా విషయాలలో ఆ వ్యక్తి ప్రస్తుతం ఏ స్థితిలో ఉన్నాడు?
5. దేవుని మహాశక్తి మరియు కృపచేత ఆయా విషయాలు ఎంత పరిపూర్ణత కలిగి ఉన్నాడు. నీకు ఎంత ఉండాలి?
6. ఆ వ్యక్తిని ఆయా విషయాలలో గురిని చేరుటకు ఏ విధానాలు అవసరమైయున్నవి.
7. క్లిష్టమైన ఈ చివరి భాగములో మనము వివిధమైన అభిప్రాయముతో సమీపించాలి. అవి:
   - ఒక వ్యక్తి నేర్చుకొనుటకు అవసరమైన సత్యములు
   - అభివృద్ధిని సాధించుటకు అవసరమైన క్రియలు
   - ఏయే విషయాలలో మనము వివేచన కొరకు ప్రార్థిస్తున్నాము.

**శిష్యరికపు యోచనలు :**

మొదట శిష్యరిపు కీలక విషయంలను చూసి తదుపరి ఈ క్రింది యోచనలను చూడుడి.

శిష్యరికపు అభిప్రాయాలు 3 భాగాలు కలిగియున్నవి.

- శిష్యరికపు నిర్వచనము (శిష్యరికపు అభిప్రాయమును నిర్వచించుట)
- శిష్యరికపు వివరణ (ఆత్మీయ క్రమములు మరియు శిష్యరికము)
- శిష్యరికమును రూపొందించుట (శిష్యరికపు విషయాలను రూపొందించుట)

ఈ దినములలో ప్రతీవారు తమమట్టుకుతామే నేర్చుకొనుటకు అవకాశం ఇస్తున్నామా? స్వతంత్రులుగా ఉండే భావంలో పోరాడవలసియున్నది. క్రీస్తు శిష్యులను ఏర్పరచుకొనమని చెప్పెను. ఇచ్చుట, శిష్యరికం పొందుట, సువార్తచేయుట, కుటుంబ బాధ్యత పొరుగువారిని ప్రేమించుట మొ. విషయాలలో సంఘం యొక్క పాత్రను మనం ఆలోచించవలసి అవసరం ఉంది.


ఉదాహరణకు నీవు ఒక సంఘ పెద్దగా నీ సంఘ బిడ్డల విషయంలో వారు దుర్భోదలకు లోనుకాకుండా కాపాడేవిషయంలో జాగ్రత్త తీసుకొనవలెను. నీ సంఘ నాయకులతో కలిసి ప్రార్థించాలనే ఆలోచన కలిగియుండాలి. దేవుని యొద్దకు ఏ విధంగా తీసుకువెళ్తున్నాము అనే విషయమై దృష్టించాలి.

# శిష్యరికమునకు వివరణ


**కొన్ని సంఘాలు, కొంతమంది క్రైస్తవులు మాత్రమే ఎందుకు వర్ధిల్లుచున్నారు.**

**మిగతావారు ఎందుకు ఎదుగుటలేదు అనే మర్మాన్ని ఇది విప్పును.**

**బాహ్యమైన ఒత్తిడులు లోనికి వెళ్ళి ఒత్తిడికి గురిచేయుట**




**ఆంతరంగికమైనవి బయటవాటిపై ఒత్తిడి చేయుట**




## క్రియా ఆధారితమైన

మనము దేవుని సేవించునపుడు క్రియా ఆధారితమైన వారిగా వుంటాము. ఎందుకంటే బయటనుండి వచ్చే ఒత్తిడి క్రియలను అనుసరించుటకు నడపించును.
ఈ విషయంలో దేవునికంటే మన చుట్టు ఉండే వారివలననే క్రియలు చేయడానికి ఉత్సాహం, శక్తి వస్తాయి.
కొన్ని సమయాలలో మనము దేవుని ప్రేమించే వారముగా అగపడతాము. నిజానికి అది అబద్ధం.


## హృదయ పూర్వకమైన

ఆంతరంగిక ఒత్తిడిలు మన బాహ్య ప్రవర్తనలో మార్పును తెస్తాయి. ఎందుకనగా మనము హృదయ ఆధారితముగా దేవుని ఆరాధిస్తాము.
ఈ విషయంలో దేవుని శక్తినుండి మనలో ఉత్సాహం, సంతోషం, బలము ఉద్భవిస్తాయి.
దేవుని వాక్యమును ప్రేమించువారముగా దేవుని జీవనమిచ్చే ఆత్మయొక్క వ్యత్యాసమును ఉద్దేశపూర్వకంగా చూపించవలసివారమై ఉన్నాము.

"అందుకాయన వారితో ఈలాగు చెప్పెను - ఈ ప్రజలు పెదవులతో నన్ను ఘనపరచుదురు కానీ వారి హృదయం నాకు దూరంగా ఉన్నది"

## శిష్యరికపు భావనలు

"మీరు సంపూర్ణ జ్ఞానమును ఆత్మ సంబంధమైన వివేకమును గల వారును ఆయన చిత్తమును సంపూర్ణముగా గ్రహించినవారునై ప్రతి సత్కార్యములో సఫలులగుచు దేవుని విషయమై జ్ఞానమందు అభివృద్ధి పొందుచు అన్ని విషయాలలో ప్రభువును సంతోషపెట్టునట్లు ఆయనకు తగినట్టుగా నడుచుకొనవలెను." కొలస్సీ 1 : 10




**పరిపక్వత చెందిన ఒక క్రైస్తవుడు తన జీవితంలోని ప్రతీ విషయములో ప్రభువైన యేసుక్రీస్తుచే ప్రభావితం చేయబడును.**


> **దైవ జనుని అభిప్రాయంలు శక్తి మన జీవితంలోని ప్రతీ విషయంపై ప్రభావితం చూపును.**

1. దేవుడు మన జీవితంలో ఎప్పుడైతే కేంద్రం అవుతాడో అప్పుడు మనం ఆయనను సంతోషపరచుటకు జీవించెదము. ప్రతీ విషయంలో ఆయనను సంతోషపరచుట మన జీవితపు గురి అవుతుంది. ఏదైనా ఒక విషయంలో మనం దేవుని సంతోషపరచలేకపోతామో ఆవిషయం జీవితను దేవుని సహవాసం నుండి దూరముచేయును. దేవుని కంటే ఎక్కువగా దేనినైతే గౌరవిస్తామో అది విగ్రహారాధన.
2. మనమెప్పుడైతే దేవుని సంతోషపరుస్తామో, మన జీవితంలోని ప్రతి విషయంనందు దేవునిచే ప్రభావితం కావాలని కోరుకుంటాం. మన జీవితంనందు ప్రతీ విషయం దేవుని బోధ మరియు ఉద్దేశ్యంతో ప్రభావితం అయినపుడు మంచి శిష్యరికం ఏర్పడును. మన ఆలోచనలను మరియు మార్గములను చక్కపరచుటకు మరియు మన హృదయంలో దేవుని వాక్యపు వెలుగు చొచ్చుకొనునట్లు మనం ప్రతీదినం దేవుని వాక్యంను ధ్యానించవలెను

# శిష్యరికపు భావనలు

## శిష్యరికపు శ్రేణిని వివరించుట

మన జీవితంలోని ప్రతీ విషయంను పరిశీలించి వాటి ఉప విభాగాలను లెక్కించి వాటిని మార్పుచేయుటకు మనము బాధ్యులమై యున్నాము. క్రింద నియ్యబడిన 3 స్థాయిలు విశ్వాసము వివరణకు మన లేఖనంలలో ఇవ్వబడిన అనేక ఉపమానాలలోని 1 యోహాను 2 నుండి గ్రహించబడింది. చిత్రములోని ప్రతీ విభజన దేవుని విలువైన సత్యంను మనకు సంపూర్తిగా అందేజేయుటకు సహకరించుచున్నది.




**నీ జీవితంలో ప్రతీ విషయంలో దేవుడు ఏలాగు ప్రభావితం చేయుచున్నాడు?**

"ఈ ధర్మశాస్త్ర గ్రంథమును నీవు బోధింపక తప్పిపోకూడదు. దానిలో వ్రాయబడిన వాటన్నిటి ప్రకారము చేయుటకు నీవు జాగ్రత్తపడునట్లు దివారాత్రము దాని ధ్యానించిన ఎడల నీ మార్గంను వర్ధిల్లజేసుకుని చక్కగా ప్రవర్తించెదవు". (యెహోషువ 1 : 8)


## శిష్యత్వపు లక్ష్యాలు

క్రింది నియ్యబడిన మూడు స్థాయిలు విశ్వాసుల వివరణకు మన లేఖనములలో ఇవ్వబడిన అనేక ఉపమానంలలో 1 యోహాను 2 నుండి గ్రహించబడింది. చిత్రంలోని ప్రతీ విభజన దేవుని విలువైన నత్యంను మనకు నంపూర్తిగా అందజేయుటకు సహకరించు చున్నది.

వివిధ విభజనలు వ్యక్తుల వారి శిష్యరికపు స్థాయిల ప్రత్యేక అవసరతలపై దృష్టి సారించుటకు సహకరించును. పిల్లలు, పెద్దలు, యవ్వనులు ప్రతీ క్రైస్తవుడు ఈ ప్రత్యేకంగా రూపొందించబడిన స్థాయిలలో ఎదుగుటకు సహకరించును




| పిల్లలు అస్థిరమైనవారు వారికి రక్షణ అవసరం | తండ్రులు లోతైన ప్రశ్నలు కలిగియుండి వాటికి సమాధానం కనుగొనవలసి యున్నది. | యౌవనస్థులు జయించ వలసిన ప్రత్యేకమైన శోధనలను ఎదుర్కొనవలసి యుండును. |
|---|---|---|
| 12. చిన్నపిల్లలారా, ఆయన నామము బట్టి మీ పాపములు క్షమించబడినవి గనుక మీకు వ్రాయు చున్నాను.<br>13. చిన్నపిల్లలారా మీరు తండ్రిని ఎరిగి యున్నారు గనుక మీకు వ్రాయుచున్నాను. | 13. తండ్రులారా, మీరు ఆది నుండి యున్నవానిని ఎరిగియున్నారు. గనుక మీకు వ్రాయుచున్నాను<br>14 తండ్రులారా, మీరు ఆది నుండి యున్నవానిని ఎరిగియున్నారు. గనుక మీకు వ్రాయుచున్నాను | 13. యౌవనస్థులారా, మీరు దుష్టుని జయించియున్నారు. గనుక మీకు వ్రాయుచున్నాను.<br>14. యౌవనస్థులారా, మీరు బలవంతులు, దేవుని వాక్యం మీ యందు నిలుచుచున్నది, మీరు దుష్టుని జయించియున్నారు గనుక మీకు వ్రాయుచున్నాను. |




**గురి అన్నది ఒక్కటే కాని దృష్టి ప్రత్యేకత వేరు**

# శిష్యరికంను రూపొందించువారు

## క్రైస్తవులు ఏలాగు ఎదుగుదురో గ్రహించుట

ఒక వ్యక్తి దేవునిని తెలుసుకొనుటకు వచ్చినపుడు 3 ముఖ్యమైన స్పష్టమైన మార్పులు సంభవించుట మనం గుర్తించెదము. ఎలాంటివనగా దేవుని ఆత్మ ఆయనతో నివసించుచున్న స్థితి ఈ మూడు మార్పులకు రూపమిచ్చేవిగా చెప్పబడుచున్నవి. అవి ఏమనగా, మన జీవితం పచ్చిక బయలులో మంచి సదుపాయంలతో మన చుట్టూ కంచె వుంచేవి. మరియు మన ప్రాచీన స్వభావము నుండి భయం, ఇతరుల నుండి పాపము నుండి కాపాడేవి.

" అందువలన సహోదరులారా, మీ పిలుపును ఏర్పాటును నిశ్చయం చేసుకొనుటకు మరి జాగ్రత్త పడుడి. మీరిట్టి క్రియలు చేయువారైతే ఎప్పుడునూ తొట్రిల్లరు అలాగున మన ప్రభువును రక్షకుడైన యేసుక్రీస్తు యొక్క నిత్య రాజ్యములో ప్రవేశము మీకు సమృద్ధిగా అనుగ్రహింపబడును."
( 2 పేతురు 1 : 10 -11)




ఈ కారకాలు క్రైస్తవుని ఎదుగుదలకు రూపమిచ్చును. (దీనిని పరిశుద్ధపరచుట అందురు) మనము ఈ కారణాలను బాగుగా తెలుసుకుని మన ఇష్టాలను అయిష్టాలను మన ఎన్నికను ఏకీభవింపచేయవలెను. అప్పుడు మనము త్వరగా ఎదుగగలము. మనము దీనిని ఏలాగు చేస్తాము? మనము మూడు ముఖ్యవిషయాలపై ఏకాగ్రత కలిగయుందము

1 **నూతన ఆశలను గుర్తించుట :-** ఎంతగా మనము ఈ నూతన అభిరుచులను స్పష్టంగా గుర్తిస్తామో అంతగా వాటిని నిర్ధారించగలము. క్రైస్తవునికి మూలమైన శత్రువు కలవరము, వినోదము అనేది విస్తరించేవి. క్రీడలు లాగా ఏదీ కూడా స్పష్టంగా చెడ్డవి కాదు లేదా అవి పాపముతో కూడినవి కావు. కానీ సమయాన్ని, అభిప్రాయాన్ని తీసుకుంటాయి. మనము దేవునిని ఎరిగిన తర్వాత ఇతర విషయాలపై కలవరం చెందితే మనం నూతన ఆశలను గుర్తింపలేకపోతూ ఉండొచ్చు. ఏలాగైతే ఒక చిన్నబిడ్డకు కాపుదల, సమయం అవసరమో అదే విధంగా నూతన స్వభావము యొక్క అవసరం ఉంది. వినోదం అనేది మనకు కావలసిన నెమ్మదిని పాడుచేస్తుంది. మనము ఈ ఆశలను గుర్తించకపోతే వాటి విషయమై జాగ్రత్తపడలేము. మన ఆశలు దేవుని గ్రంధమును ప్రక్కను పెడితే ఆత్మీయంగా బలహీనపడతాము.




2. **నూతన ఆశలను నిర్ధారించుట:-** ఈ నూతన ఆశలను గుర్తించుటవలన నిశ్చలంగా ఆయా విషయాలపై శ్రద్ధ తీసుకునే అవకాశాన్ని కల్గిస్తుంది. ఒక వ్యక్తి నూతనంగా జన్మించినపుడు ఈ ఆశలు బలంగా ఉంటాయి. ఎందుకనగా దేవుని అధికమైన కృపవలన మన పాపపు మార్గంలకు విరోధముగా ఉండటమే. దేవుని వాక్యంను గూర్చి క్రమంగా తెలుసుకొనుటకు, దేవుని ప్రజలతో ఉండుటకు, దేవునిని ఆరాధించుటకు, లోకంలో పాపం నుండి పాత మార్గంల నుండి తొలగిపోవుటకు ఇదే సమయము. ఈ మూడు క్రియలను చేయుటకు మన హృదయం అనుమతించితే మన అభివృద్ధి జరుగుతుంది. దీనిని మనం గ్రహించుట లేదు. ఏ విధంగా ఒక చంటి బిడ్డ పాలు త్రాగుట వలన తన దాహాన్ని తీర్చుకుంటాడో అదే విధంగా క్రీస్తు నందు నూతనంగా సృష్టించబడిన వ్యక్తి కూడా వాక్యం కొరకైన దాహం కలిగియుంటాడు. ఈ ఆశలను మనం ఎంత నిశ్చయంగా అభివృద్ధి పరుస్తామో అంతగా మనం కాపాడబడతాము. ఈ ఆశలను మితంగా అభివృద్ధి చేస్తే శత్రువు మనలో ప్రవేశించి మన జీవితంలను ఇబ్బందులకు గురిచేయును.




3. **వివేచించుట మరియు పోటీపడుతున్న ఆశలను తిరస్కరించుట :-** మనము క్రైస్తవులమైనప్పటికీ, మన ప్రాచీన ఆశలకు విధేయులము కావలసిన అవసరం లేనప్పటికీ మనము శరీరంతో ఉన్నవాళ్ళ మనతో ఉంటాయి. ఈ ఆశలు ఉప్పొంగి మన శ్రద్ధను, ఏకాగ్రతను ఎత్తి చూపుతాయి. అవి వాటిని నెరవేర్చమని సూచనలిస్తాయి. ఈ ప్రాచీన ఆశలకు మనం ఎప్పుడు లోనవుతామో అప్పుడు పాపము మన జీవితంలపై అధికారం చెలాయించును. దేవుని నుండి సూచనలను పొందలేము.

"అటువలె మీరును పాపము విషయమై మృతులుగాను దేవుని విషయమై క్రీస్తు యేసునందు సజీవులుగా మిమ్ములను మీరే ఎంచుకొనుడి. కాబట్టి శరీర దురాశలకు లోబడునట్లుగా చావునకు లోనైన మీ శరీరమందు పాపమును ఏలనియ్యకుడి. మరియు మీ అవయవములను దుర్నీతి సాధనములుగా పాపమునకు అప్పగింపకుడి. అయితే మృతులలో నుండి సజీవులమనుకుని, మిమ్మును మీరే దేవునికి అప్పగించుకొనుడి, మీ అవయవములను నీతి సాధనములుగా దేవునికి అప్పగించుడి. ( రోమా 6 : 11-13).

వాటిని మనము ఏలాగు గుర్తించగలము? ఇది సులభం. గలతీ 5 : 19-21 నందు ఇవ్వబడినట్లు శరీర కార్యములు, ఆత్మఫలము ఉన్నవి. అవి ఎల్లప్పుడు దేవుని ఆత్మకార్యమునకు సంపూర్తిగా విరోధమై యున్నది. శరీర కార్యములు స్పష్టమైయున్నవి; అవేవనగా, జారత్వము, అపవిత్రత, కాముకత్వము, విగ్రహారాధన, అభిచారము, ద్వేషములు, కలహము, మత్సరములు, క్రోధములు కక్షలు, భేదములు, విమతములు, అసూయలు, మత్తతలు, అల్లరితో కూడిన ఆటపాటలు మొదలైనవి. వీటినిగూర్చి నేను మునుపు చెప్పిన ప్రకారము ఇట్టివాటిని చేయువారు దేవుని రాజ్యమును స్వతంత్రించుకొనరని మీతో స్పష్టముగా చెప్పుచున్నాను.(గలతీ 5 : 19-21)

సంగ్రహము : మన నూతన ఆత్మీయ జీవితంపై శ్రద్ధ కలిగియుండుట వలన, నెరవేర్చుకొనుట వలన మంచి ఆత్మీయ అలవాట్లు, క్రమ శిక్షణను నిర్మించుకొనగలం. అనుదినం వేకువనే లేచి దేవుని వాక్యంను చదివి ప్రార్థిస్తాము. ఇవి ఆత్మీయ రూపకరణ చేసేవి లేదా దృష్టియుంచుట వలన మనం వర్ధిల్లెదము. మనము ఆత్మానుసారంగా జీవిస్తేనే మన శరీరాశలనుండి కాపాడబడెదము.

నేను చెప్పునదేమనగా ఆత్మానుసారముగా నడుచు కొనుడి, అప్పుడు మీరు శరీరేచ్ఛను నెరవేర్చరు. శరీరము ఆత్మకును, ఆత్మ శరీరమునకును విరోధముగా అపేక్షించును. ఇవి యొకదానికొకట వ్యతిరేకముగా ఉన్నవి గనకు మీ రేమిచేయ నిచ్ఛయింతురో వాటిని చేయకుందురు. (గలతీ 5 : 16,17)

మీరిట్టి క్రియలు చేయువారైతే ఎప్పడును తొట్రిల్లరు. అలాగున మన ప్రభువును రక్షకుడైన యేసు క్రీస్తు యొక్క నిత్య రాజ్యములో ప్రవేశము మీకు సమృద్ధిగా అనుగ్రహింపబడును. ( 2 పేతురు 1 : 11)

# స్వతంత్రత మరియు శిష్యరికము

స్వతంత్రత శక్తియై యున్నది. స్వతంత్ర అనే దానికి చాలా అర్ధములు ఉన్నప్పటికీ స్వతంత్రత అనేది మన సామర్థ్యత గూర్చి చెప్పను. ఉద్యమం, ప్రవేశము, ఇష్టాలు, స్థలాలు అనేవాటి గూర్చి తెలుపును. దేవుడు తన వాక్యమందు స్వతంత్రతకు రెండు స్థితులను పలుసార్లు చూపించును.

1

**విడుదల**

"స్వతంత్రత నుండి"



"హానికరమైనవి మరియు దేవుని ఇష్టం కానివాటిని విడిచిపెట్టే సామర్థ్యం"

2

**నెరవేర్పు**

"స్వతంత్రకు"



"దేవుని చిత్తానుసారము సంపూర్ణ జీవితంను జీవించే సామర్థ్యం"

**"యెహోవా, నేను నిజముగా నీ సేవకుడను, నీ సేవకుడను, నీ సేవకురాలి కుమారుడనైయున్నాను. నీవు నా కట్లు విప్పియున్నావు" కీర్తన (116 : 16).**

మన జీవితములో కష్టాలు ఎదురైనపుడు కలవరమునుండి విడిపించుటకు, మనలను దేవుడు పిలిచి వాడుకొనును. నము కష్టాల నుండి విడిపించడమే కాకుండా యేసువలె జీవించుటకు మనకు స్వతంత్రత అనుగ్రహించును.

**స్వతంత్రతపై ఇతర భావనలు**


మన ఆలోచనలు గొప్పవి అని మనం అనుకుంటాము. మన లోకాశల వలన మనం సమస్యలను ఎదుర్కొంటాము. దేవుని ఏర్పాటు కంటే లోకాశలకు ఎక్కువ విలువనిస్తాము కానీ క్రీస్తు ఈ లోకంలో మనకు మాదిరికరంగా జీవించెను..

యేసుక్రీస్తు యోహాను 8 : 32 ఈలాగు చెప్పెను.

"సత్యము మిమ్ములను స్వతంత్రులనుగా చేయును."


# పాపము మరియు సాంప్రదాయపు స్థాయిలు

# పాపపు స్థితి





గతకాలంలో ఏ స్థితిని తక్కువగా పరిగణించబడిందో ప్రస్తుతం అది ఉన్నతిగా లెక్కింపబడుతున్నది. అంటే గత కాలపు స్థితి మంచిది అని కాదు. ఎంతగా మనము పాపంనకు దిగజారిపోయేమో అనేది దీని భావం ప్రస్తుతం ఈ భయంకరమైన పాపం నుండి వైదొలగడం అనేది చాలా కష్టసాధ్యం.

ప్రస్తుతం మనం లోకంలో జరుగుచున్న (ప్రసార సాధనాలలో చూపుచున్న సంగతులు 50 సంవత్సరాల క్రితం ఉన్న వారికి ఊహించలేనివి కదా? అంటే జారత్వం, కాముకత్వం, స్వలింగ సంపర్కం, పరిత్యాగం(విడాకులు), జూదం, గర్భస్రావం, తుంటరితనం, హింస మొదలగు నీచమైనవి వారు ఊహించలేనివి.




మన పాపపు అహంకారము మన పరిస్థితిని చెడ్డగా మారుస్తుంది. మనము ఎన్నాళ్ళయితే చుట్టూఉన్న సాంప్రదాయాల్ని పాటిస్తామో అప్పుడు మనము బాగుగా ఉన్నామని తలుస్తాము. కాని ఇది మనము మార్పు చెందలేని, చెందనివ్వని నాశకరమైన ఊబి వంటిది. ప్రస్తుత కాలపు ప్రసార సాధనాలు మనలను ఇంకా హీనముగా దిగజార్చుతున్నాయి.




## పట్టుదలయే మన నిరీక్షణ

మనము ఎప్పుడైతే హీనమైన వెనుకబడిన స్థితిలో ఉంటామో అప్పుడే పట్టుదల మనకు సహకరిస్తుంది. రెండు సందర్భాలలో పట్టుదల మనకు ఉపయోగ పడుతుంది.

1. మన చుట్టూ ఉండే వారికన్నా, సాంప్రదాయాలకన్నా క్రింద స్థాయికి చేరినపుడు మనము దేవునికి విధేయులమువుదుము. మన పాపముల నుండి విడుదల పొందడానికి దేవుని వెదకడానికి ఇష్టపడతాము.
2. మన ఆత్మీయ అనుభవాలు దేవునికి దగ్గర చేస్తాయి. ఈ లోకంలో విసిగి వేసారిన మన పరిస్థితి మనలో పశ్చాత్తాపాన్ని కలిగించే దేవునికి సమీపస్థులుగా చేస్తుంది.


# మన ఆత్మీయ క్షీణతను గ్రహించుట

## క్షీణతయొక్క దశలు

మన ఆత్మీయ జీవితం వెనకబడడాన్ని చాలా అరుదుగా గుర్తిస్తాము. యేసు ప్రభువు పరిసయ్యుల పులిసిన పిండిని గూర్చి వివరించెను.

1. పౌలు పులిసిన పిండి వలన జరిగే అనర్థాలను వివరించెను.
2. ఇతరులకు చెడు చేయాలనే మనస్సు వారి అభివృద్ధిని అంగీకరించక దాన్ని నిరోధించడానికే ప్రయత్నించెదరు.

   "ఆ పాతదైన పులిసినపిండిని తీసిపారవేయుడి" న్యాయాధిపతుల గ్రంధమునుపైన ఇవ్వబడిన చిత్రము చూపుతుంది. విశాలమైన మార్గము నాశనమునకు నడచును. మోసము మరియు వంచన అనేవి పాపమునకు నడుపుతాయి.




## శత్రువును ఎదుర్కొనుట :

మనకు ఈ లోకములో ముగ్గురు శత్రువులు ఉన్నారు. వారు సాతాను, లోకాశలు మరియు శరీరము మన శరీరమే మనకు కనిపించని శత్రువు. ఇది ప్రతీ క్షణము మన బలహీనత కొరకు ఎదురుచూస్తుంటుంది. అంతేకాకుండా మన ఆత్మీయ జీవితాన్ని ఇంకా దిగజార్చుతుంది. మనము ఎప్పుడైతే శరీరానుసారముగా ప్రవర్తించడానికి ఇష్టపడతామో అప్పుడే లోకాశలు, సాతానుడు మనలో చొరబడటానికి వీలగును.

శరీరానికి అవకాశమిస్తే అది ఎల్లప్పుడు పాపము చేయడానికే ముందుంటుంది. ఈ శరీరము ఎన్నడూ మంచి పనులను జరిగించదు. ఈ శరీరము ఎల్లప్పుడూ చెడ్డదే. రోమీయులకు వ్రాసిన పత్రిక 8వ అధ్యాయంలో శరీర విషయమును చూడుము.

8.5 శరీరానుసారులు శరీర విషయముల మీద మనస్సునుంతురు.

8.6 శరీరానుసారమైన మనస్సు మరణము

8.7 శరీరానుసారమైన మనస్సు దేవునికి విరోధమై యున్నది.

8.7 అది దేవుని ధర్మశాస్త్రమునకు లోబడదు.

8.7 ఏ మాత్రమును లోబడనేరదు

8.8 శరీరస్వభావము కలవారు దేవుని సంతోషపరచనేరరు.

## ఆత్మీయ పురోభివృద్ధి కొరకు పోరాటము :

"ఆత్మానుసారముగా నడచుకొనుడి అప్పుడు మీరు శరీరేచ్ఛను నెరవేర్చరు" (గలతీ 5:16) అని అపోస్తలుడైన పౌలు చెప్పెను. దేవుని మార్గములలో నడుచుకొనుటకు మనము ఎల్లప్పుడూ సంసిద్ధులమై యుండాలి. మరియొక మాటలో చెప్పాలంటే మనము ఎప్పుడూ విశ్రాంతిగా ఎటువంటి శ్రమలు లేకుండా సుఖముగా జీవించలేము.

మంచి క్రైస్తవులు క్రమముగా ఉపవాసముంటూ, వాక్యంను ధ్యానిస్తూ, ప్రార్థిస్తూ తమ ఆత్మీయ జీవితాన్ని బలపరచుకుంటారు. వీరు దేవుని మీదనే ఆదారపడుచూ, ఆయననే ఆశ్రయిస్తూ పాపమును అసహ్యించుకుంటారు. వారు దేవుని యొక్క గొప్ప కార్యములను తమ జీవితాలలో చూస్తారు. వీరు దేవునిలోనే సంతోషిస్తారు. మంచి క్రైస్తవ పద్ధతులు అవలంభించుట వలన మన జీవితంలో పాపము అనే వేరు ఇక అంకురింపదు. ఎందవలననగా మనము దేవుని అతి పవిత్రమైన ప్రేమ మరియు కృపలచే పట్టబడియున్నాము

# న్యాయాధిపతుల గ్రంథము

## దేవుని ప్రజల క్షీణత మరియు నూతన పరచబడుట


## న్యాయాధిపతులు 2 : 10 - 19

### న్యాయధిపతుల వలయము వ్యక్తిగత పరిశీలన

**వలయము**

సీనాయి పర్వతము మీద దేవుడు తన ప్రజలతో చేసిన నిబంధన మీదనే పైన చెప్పబడిన వలయాకారపు విమోచన ఆధారపడిఉంది. ఐగుప్తులో ఇశ్రాయేలీయులలను శ్రమల నుండి విడిపించమని ఆయనకు మొఱ్ఱపెట్టినపుడు ఆయన వారిని ఏ విధంగా విడిపించెనో మనము చూడగలము. ఇశ్రాయేలీయులు దేవుని విడిచిపెట్టినప్పటికీ, వారు తమ శ్రమలలో ఆయన సహాయం కొరకు వేడుకొనినపుడు వారి శ్రమల నుండి వారిని విడిపించుచున్నాడు. (న్యాయ 2:1)

ఇశ్రాయేలీయులు దేవునికి దూరమగుట మరియు ఆయనవైపు తిరుగుట అనేది ఈ న్యాయాధిపతుల గ్రంథంలో పలుమార్లు జరిగిన ప్రక్రియ




1. జాగ్రత్తగా ఉండుము :- దేవుని పట్ల మనకు ఉండే ప్రేమను విడిచిపెట్టడమనేది నిజంగా చాలా భయంకరమైనది. దేవునిపై నీకున్న ప్రేమను ఏ విధంగా కనపరచుచున్నావు? నీవు వెచ్చగా ఉన్నావా? లేదా భయంకరమైన నులివెచ్చని స్థితిలో ఉన్నావా? నీ ఆత్మను పునః పరిశీలించుకుని ఆయనను ఆరాధించు, ఆయన వాక్యమును ధ్యానించుము. మరియు సువార్త ప్రకటించుము.

2. దేవుని తట్టు తిరుగుము: మనము మన జీవితాలలో ఆయనను వెదికినంతకాలము ఆయనతో ఎదుగుచూ ఆయన ఆధీనమందుండగలము.

నీ జీవితంలో దేవుని వెతకని పరిస్థితులు ఏమైనా ఉన్నాయా? బహుశ ఇలాంటి పరిస్థితులను నీవు జయించలేక పోయి ఉండవచ్చు. దేవుని తట్టు తిరుగుము. ఆయన మనలను బాగుచేయుటకు (రక్షించుటకు) ఇదియే సమయము.

ఇశ్రాయేలీయులకు దేవునితోగల సంబంధమును, వారిలో వచ్చిన మార్పులను ఖచ్చితంగా పైన చూపబడిన వలయము తెలియజేస్తుంది. నూతన నిబంధన పాత నిబంధన మాదిరిగానే మన ఎదుట క్రియాత్మకమగుచున్నది.

| | ఉజ్జీవము మరియు<br>క్షీణతల వలయము | న్యాయాధిపతులు<br>3:7-11 | సామాన్యమైన |
|---|---|---|---|
| 1. | ధర్మశాస్త్రమును వారు ఎరుగరు (న్యాయా 2:10) | పాపము (7) | తిరుగుబాటు |
| 2. | దేవుని విడచి బయలును ఆరాధించుట (న్యాయా 2:11-13) | దాస్యము ( 8) | శిక్ష |
| 3. | శత్రువుల చేతిలోనుండి వారిని దేవుడు విడిపించుట ( న్యాయా 2:14) | విజ్ఞాపన (9) | పశ్చాత్తాపము |
| 4. | దేవునికి వారు మొఱ్ఱపెట్టుట ( న్యాయా 3:19) | రక్షణ (10) | విడుదల |
| 5. | దేవుడు వారిని రక్షించువారిని లేవనెత్తుట శాంతి (న్యాయా 2:16) | నెమ్మది (11) | విశ్రాంతి |

పైన చెప్పబడిన వలయము మనము దేవునియందు నడుచుటకు ఎంతగానో సహకరించును. మనము పైన చెప్పబడిన వలయములోని ఏ భాగమునందు ఉన్నామో తెలియజేస్తుంది. నీ జీవితంలోని ఏ స్థితి వలయములోని భాగము నందు ఉన్నదో తెలియజేస్తుంది? దాని తరువాత పరిస్థితి ఏమిటి? ఆ స్థితినుండి వెనుదిరుగుటకు నీకు ఏమి అవసరమై ఉన్నది? ఈ క్రింద కొన్ని ప్రశ్నలీయబడినవి. వాటిని నీ మట్టుకు నీవే ప్రశ్నించుకుని నీవు ఏ స్థితిలో ఉన్నావో పరీక్షించుకొనుము.

క్రైస్తవుని లేదా సంఘపు గుణముల యొక్క పరిశీలన

| వాక్య భాగములు | ఆత్మీయ సిద్ధాంతములు | గ్రహించుటకు ప్రశ్నలు |
|---|---|---|
| # 1. దేవుని మరచిపోవుట (2:10) ఆ తరమువారందరు తమ పితరుల యొద్దకు చేర్చబడిరి. వారి తరువాత యెహోవానైనను ఆయన ఇశ్రాయేలీయుల కొరకు చేసిన కార్యములైనను ఎరగని తరమొకటి పుట్టగా ( న్యాయాధి 2:10) | దేవునిపై ఆధారపడని క్షణము నుండే మన ఆత్మీయ నాశనం మొదలగును. స్వబుద్ధి మనల్ని దేవుని మరచువానిగా చేయును మనస్సులేని మతము దేవుని సంతోషపరచలేని క్రియలు చేయుటకు నడిపించును. | ఒక వ్యక్తి దేవుని ఎలాగు విడిచిపెట్టగలడు? దేవుని వాక్య పఠనము, ధ్యానము, ఉపవాసము మరియు ప్రార్థనా అలవాట్లయందు క్షీణతను ఎలాగు మనము గుర్తించుచున్నాము? ఒక వేళ నీ హృదయము దిగజారి పోతున్నట్లు అనిపిస్తే ఉజ్జీవ పరచు కొనటకు ఎలాంటి జాగ్రత్తలు తీసుకొనుచున్నావు |
| # 2. దేవుని విడిచిపెట్టుట : (2:11-13,17) ఇశ్రాయేలీయులు యెహోవా కన్నుల ఎదుట కీడు చేసి ఐగుప్తు దేశములోనుండి వారిని రక్షించిన తమ పితరుల దేవుడైన యెహోవాను విసర్జించి బయలు దేవతలను పూజించి తమ చుట్టునుండు జనుల దేవతలలో ఇతర దేవతలను అనుసరించి వాటికి నమస్కరించి యెహోవాకు కోపము పుట్టించిరి. వారు యెహోవాను విసర్జించి బయలును అష్తారోతును పూజించిరి. (న్యాయా 2:11-13) | మానసిక వేదన వెంబడి ఆత్మీయ అశ్రద్ధ వచ్చును. మనము పాపమునకు ఎంత ఆధీనంలో ఉంటామో మనలో పరిశుద్ధత లోటుకూడా అంతే ఉండును. తటస్థ స్థితి ఉండదు. | నీవు నీ జీవితంలో అవకాశమిస్తున్న చెడ్డ విషయములను తెలుసు కొనుము. నీవు మంచిగా ఉండుటకు ప్రయత్నించుట మాని తివా? నీవు పాపమును చేయుట మాత్రమే కాకుండా దానికి లోను కాకుండా జాగ్రత్తలు తీసుకొనుట లేదు. ఎలాంటి కష్టం నీకు ఎదురగుచున్నది? |
| # 3. దేవుడు కీడును రప్పించుట ( 2 : 14-15) కాబట్టి యెహోవా కోపాగ్ని ఇశ్రాయేలీయుల మీద మండెను. ఆయన దోచుకొనువారిచేతికి వారిని అప్పగించెను. వారు ఇశ్రాయేలీయులను దోచుకొనిరి.ఆయన వారి చుట్టునున్నవారి శత్రువుల చేతికి వారిని అప్పగించెను కనుక వారు తమ శత్రువులఎదుట నిలువలేక పోయిరి. యెహోవా వారితో చెప్పినట్లు, యెహోవా వారితో ప్రమాణం చేసినట్లు,వారు పోయిన ప్రతి స్థలమున వారికి బాధకలుగ జేయుటకు యెహోవా వారికి శత్రువాయెను. గనుకవారికి మిక్కిలి ఇబ్బంది కలిగెను. ( న్యాయా 2: 14,15) | మనము చేసిన పాపము వలలనే శ్రమలు కలుగు చ్చుని. పాపము చేత నాశనం కావడానికి వీలుగా మనలను మనం తయారు చేసుకుంటున్నాము. కానీ మన పరలోకపు తండ్రి మనలను తన తట్టు త్రిప్పుకోవ డానికి వీటిని చూసి చూడనట్టుగాఉంటున్నాడని మనం గ్రహించాలి | నీవు ఎంచుకున్న మార్గమున నీకు కష్టముగా అనిపించుట నీవు గమనించితివా? నీ సంఘములో నీ జీవితస్థితి ఏమిటి ? దేవుడు నిన్ను శిక్షించుచున్నాడని అనుకొనుచున్నావా? ఎటువంటి పాపము చేయుట ద్వారా నీవు ఈలాంటి స్థితికి వచ్చియున్నావు |
| # 4. దేవుడు విడిపించేవారిని లేవనెత్తుట (2: 18) తమ శత్రువులు తమ్మును బాధింపగా వారు విడిచిన నిట్టూర్పులు యెహోవా విని సంతాపించి వారి కొరకు న్యాయాధిపతులను పుట్టించి, ఆయా న్యాయాధిపతులకు తోడైయుండి వారి దినములన్నిటను వారి శత్రువుల చేతిలోనుండి ఇశ్రాయేలీయులను రక్షించెను. (న్యాయా 2 : 18) | ఇశ్రాయేలీయులు దేవుని విడచి చెడుతనము జరిగించిననూ ( 13 : 1) ఆయన వారి శ్రమలనుండి విడిపించువారిని పుట్టించు చున్నాడు. ( 13:2-25) అటువంటిది దేవుడు తన ప్రజలతో చేసిన నిబంధన ఎంతటి అద్భుతమైన కృప, సహనము కలిగి దేవుని రక్షణ కొరకు నిరీక్షించుడి. | సహాయం చేయువారు లేరని విసుగు చెంది యున్నావా? శ్రమల నుండి ఉపశమనం పొందుటకు ఏలాగు ప్రయత్నించి తివి? దేవునికి మొర పెట్టితివా? |
| # 5. నెమ్మది కలిగియుండుట ( 2:16) ఆ కాలమున యెహోవా వారి కొరకు న్యాయాధిపతులను పుట్టించెను. వీరు దోచుకొనువారి చేతిలోనుండి ఇశ్రాయేలీయులను రక్షించిరి. | దేవుడు తాను ఏర్పరచుకొనిన వారిచే తమ బిడ్డలను విడిపిస్తే ఎంత గొప్ప ఆనందం. మన హృదయాలు ఆనందంతో కృతజ్ఞత కలిగి ఉంటాయి, కాని జాగ్రత్తగా ఉండుము. సంతుష్టి స్వబుద్ధిని మరియు అసంతృప్తికి దారి తీయును. | నీవు దేవునిపట్ల కృతజ్ఞత మరియు తృప్తి కలిగియున్నావా? నీవు స్తుతి గీతములు పాడుచు దేవుని సన్నిధిని అనుభవించు చున్నావా? |

## అభివృద్ధికి స్థిరమైన ఒడంబడికలు :

దేవుడు ఎల్లప్పుడూ మనము అభివృద్ధి చెందాలని, ఫలించాలని కోరుచున్నాడు. కానీ, ఫలించడానికి కొన్ని నిబంధనలు కలవు. దేవుని ప్రేమ తన ప్రజలపట్ల సహజమైనది. దేవుడు అన్ని కాలములలోను తన ప్రజలకు తోడై యుండి వారిని నడిపించును. తన ప్రజలు ఎల్లప్పుడూ యదార్థముగా, నీతిమంతముగా జీవించాలని దేవుని ఆకాంక్ష పాత నిబంధనలోని చారిత్రకమైన పుస్తకంలు ఈ అభివృద్ధి సూత్రంలను చెప్పుచున్నవి. విధేయత ఐశ్వర్యంను, ఘనతను, ఆనందమును ఇచ్చును. అయితే అవిధేయత లేమిని, శ్రమలను తెచ్చును. ఈ న్యాయాధిపతుల గ్రంధంలో కూడా పైన చెప్పబడిన సూత్రంలు తెలియజేయబడినవి. ఇవి మనలను దేవునికి ఏ విధంగా వేడుకొనవలెనో మరియు ఆయన నుండి ఆశీర్వాదంలను పొందుకొనుటను నేర్పించును.

# న్యాయాధిపతుల గ్రంథము

**న్యాయాధిపతులు**

1. ఒత్నీయేలు
2. ఏహూదు
3. షమ్గరు
4. దెబోరా
5. బారకు
6. గిద్యోను
7. అబీమెలెకు
8. తోలా
9. యాయీరు
10. యెఫ్తా
11. ఇబ్సాను
12. ఏలోను
13. అబ్దోను
14. సమ్సోను
15. ఏలీ (1)
16. సమూయేలు

## పూర్వపు చరిత్ర

### న్యాయాధిపతుల గ్రంథ పరిచయము :-

మన చుట్టూ ఉండే వారి వలననే మనకు సమస్యలు ఎదురగుచున్నవని మనము అనుకొంటాము. ఇది కొన్ని సమయాలలో నిజము కావచ్చు. కానీ న్యాయాధిపతుల గ్రంధంను మనము సరిగా అర్ధం చేసుకొనినట్లయితే మన అవివేకమునకు ప్రతిఫలమే బాధలు, వేదనలు, శ్రమలు అని గ్రహించగలము. ఆయన ఒక్కడే తమ ప్రజల జీవితంలకు అతి సమీపంగా ఉండేవాడు. ఉదాహరణకు దేవుడు తన ప్రజల అవిదేయతను బట్టే శ్రమలను కలుగజేయుటను ఈ న్యాయాధిపతుల గ్రంధమందు చూడగలము.

మెసపతోమియన్లు
(ఉత్తరాన)

కనానీయులు (మధ్య) | ఇశ్రాయేలీయుల దేశము | అమ్మోనీయులు (పశ్చిమాన)

ఫిలిష్తీయులు
(దక్షిణాన)

మన చుట్టూ ఉండువారినే కాకుండా మన అంతర్గతములో కూడా పోరాటముండును. మన జీవితంలోని ముఖ్యమైన నిర్ణయాలు దేవుని మీద, ఆయన మార్గంలను అనుసరించుటమీద లేదా మన స్వంత నిర్ణయాలు అనగా చెడు మార్గంల మీద ఆదారపడియుండును. మనము పాపముతో పోరాడుటకు ఇష్టపడని ఎడల అది మనలను చుట్టుముట్టును. దేవునిని, ఆయన మార్గములను అనుసరించుటయే పాపమును జయించుటకు మూలము.

ఏలీ, సమూయేలు తప్ప మిలిగిన 14మంది న్యాయాధిపతులు ఇశ్రాయేలు దేశమంతటా విస్తరించిరి. న్యాయాధిపతుల కాలమునకు ముందు ఈ దేశము వివిధ ఇశ్రాయేలు గోత్రములకు విభజించబడినది. మెసపతోమియన్లు, అమ్మోనీయులు కనానీయులు, ఫిలిష్తీయులు అనే వివిధ శత్రువుల చేతులలో ఈ ప్రాంతము ఉండినది.


అందువలననే ఇశ్రాయేలీయులు జీవంగలిగిన దేవుని విడచి బయలు అష్తోరోతు దేవతలను ఆరాధించిరి. కాబట్టి దేవుని కోపాగ్ని ఇశ్రాయేలీయుల మీద రగులుకొని వారిని దోచుకొనువారి చేతికి అప్పగించెను. వారి చుట్టు నుండు శత్రువుల చేతికి ఇశ్రాయేలీయులను అమ్మివేసెను. వారి శత్రువుల ఎదుట నిలువలేకుండా చేసెను. దేవుడు తాను సెలవిచ్చినట్లు మరియు ప్రమాణము చేసినట్లు ఇశ్రాయేలీయులు ఎచటికి పోయినను దేవుని హస్తము వారికి కీడు కలుగజేసెను. కావున వారు మరి ఎక్కువగా బాధనొందిరి. అప్పుడు దేవుడు వారిని దోచుకొనువారి చేతిలో నుండి విడిపించుటకు న్యాయాధిపతులను లేపెను. అయినను వారు తమ న్యాయాధిపతులకు చెవి యొగ్గక అన్య దేవతలకు సాగిలపడుచూ వ్యభిచరించువారైరి.

తమ పితరులు యెహోవా ఆజ్ఞను అనుసరించి నడిచిన మార్గము నుండి త్వరగా తొలగిపోయి యితర దేవతలతో వ్యభిచరించి వాటికి నమస్కరించిరి. తమ పితరులు ఆ ఆజ్ఞలను అనుసరించినట్లు వారు నడవకపోయిరి. తమ శత్రువులు తమ్మును బాధింపగా వారు విడిచిన నిట్టూర్పులు యెహోవా విని సంతాపించి వారి కొరకు న్యాయాధిపతులను పుట్టించగా , ఆయా న్యాయాధిపతులకు తోడైయుండి వారి దినములన్నిటను వారి శత్రువుల చేతులలో నుండి ఇశ్రాయేలీయులను రక్షించెను. ఒక్కొక్క న్యాయాధిపతి చనిపోగా వారు వెనుకకు తిరిగి ఇతర దేవతలను అనుసరించి

పూజించుచు వాటికి సాగిలపడుచు ఉండుట వలన తమ క్రియలలోనేమి, తమ మూర్ఖ ప్రవర్తనలోనేమి దేనిని విడువక తమ పూర్వీకుల కంటే మరి మిగుల చెడ్డవారైరి. కాబట్టి యెహోవా కోపాగ్ని ఇశ్రాయేలీయుల మీదమండగా ఆయన ఈలాగు సెలవిచ్చెను. ఈ ప్రజల నామాట వినక, వారి పితరులతో నేను చేసిన నిబంధనను మీరుదురు. (న్యాయా 2 : 17-20, ఎన్.ఎ.ఎస్.బి)

**న్యాయాధిపతుల కాలము :-**

ఇశ్రాయేలు దేశమంతట న్యాయాధిపతులు విస్తరించిరి. ఏలీ, సమ్సోను, సమూయేలు మొదలగు వారు వివిధ కాలంలలో పాలించిరి. క్రీ. పూ. 1300లో మొదటి న్యాయాధిపతిగా ఒత్నీయేలుతో ప్రారంభమై క్రీ.పూ. 1050 సమూయేలు పాలనతో ముగిసింది. యెహోషువ తరువాత ఆయనకు నమ్మకముగా ఉండినవారి వివరములు ఈ క్రింద ఇయ్యబడిన పట్టికలో తెలియజేయబడింది. దేవునికి ఆయన నుండి తొలగిపోయిన ఇశ్రాయేలీయులకు మధ్య దేవుడు న్యాయాధిపతులను మధ్యవర్తులుగా సృష్టించెను. మిగతా రాజ్యాలవలె తమకు కూడా ఒక రాజును కోరుకొనడంతో ఈ న్యాయాధిపతుల కాలము ముగిసెను.




ఆ కాలమందు శత్రువులు ఇశ్రాయేలీయులను బహుగా హింసించిరి. మనము చదివినట్లు దేవుడు శత్రువుల యొక్క బలమును ఎక్కువ చేసెను. ఎందుకనగా ఇశ్రాయేలీయులు వారిని దేశమునుండి వెళ్లగొట్టబడలేదు. ఇశ్రాయేలీయులకు వారు ప్రక్కన బల్లెమువలె తయారైరి.

"గనుక నేను నియమించిన విధి ననుసరించి వారి పితరులు నడిచినట్లు వీరును యెహోవా విధి ననుసరించి నడుచుదురో లేదో ఆ జనము వలన ఇశ్రాయేలీయులను శోధించుటకై యెహోషువ చనిపోయిన కాలము శేషించిన జనములలో ఏ జనమునువారి ఎదుట నుండి వెళ్లగొట్టను. అందుకే యెహోవా ఆ జనములను యెహోషువ చేతికప్పగింప కయు మాని వారిని ఉండనిచ్చెను." ( న్యాయా 2 : 21 - 23)

**కనానీయుల కాలమ క్రీ..పూ 14వ శతాబ్దము.**

కనానీయులు క్రీపూ. 14వ శతాబ్దములో ప్రబలిరి. ఏల్ మరియు బయలు వారి ప్రధాన దేవతలు.

**హిత్తీయుల పాలన క్రీ.పూ. 1800-1200**

హిత్తీయులు మొట్టమొదటిగా యుద్ధంలో ఇనుప రధములను ఉపయోగించిరి.

(1) మాంత్రికము

(2) సోదె చెప్పుట

(3) బలి అర్పణలు వారి ప్రధాన ఆచారములు.

# ఆత్మ ఆధారిత బోధ

## బోధకు 7 గొప్ప సూత్రములు

నీ బోధనా సామర్థ్యాలను ఏవిధంగా నూతనపరచుకుంటావు? పరిశుద్ధాత్మ దేవుడు బోధకులకు జ్ఞానమును, వివేకమును ఇచ్చునని అది దేవుడిచ్చు గొప్ప వరమని మనము ఎరుగుదుము. పరిశుద్ధాత్మ అభిషేకంతోనే యేసు ప్రభువు అద్భుతమైన బోధలు చేసెను. దేవుని ఆత్మ మన బోధలను ఏ విధంగా బలపరచునో ఒకసారి చూద్దాం.

- **ఆకాంక్ష** : దేవుని వాక్యము మన హృదయాలకు అర్థమయ్యే విధంగా ఉండాలని మనము కోరుకుంటాము.
- **ఉద్దేశ్యము** : దేవుని వాక్యము మనల్ని సంపూర్ణులుగా, ఐశ్వర్యవంతుల్ని చేయునని మనము నమ్ముదుము.
- **విధేయత** : మనల్ని బోధించడానికి దేవుని ఆత్మకు మనమెప్పుడైతే లోబడుతామో అప్పుడే ఆయన బోధలను మనము గ్రహించగలము.
- **ప్రార్థనాపూర్వకముగా** : ప్రార్థనా పూర్వకముగా మనము దేవుని ఆత్మ మీద ఆధారపడితేనే ఆయన ఉద్దేశ్యాలను బోధపరచును.
- **శ్రద్ధ** : అన్ని విధాల, అన్ని సమయంలలో దేవుని ఆత్మ మనల్ని బోధించునని మనము గ్రహించాలి.
- **మార్పుతో కూడిన** : దేవుని గూర్చిన లోతైన మర్మాలను తెలుసుకొనడానికి పరిశుద్ధాత్మ సహాయాన్ని మనము అర్థించాలి.
- **ధ్యాన సహితమైన** : దేవుని వాక్యం మనలో నిలిచియుండటానికి, దానిని ధ్యానించడానికి దేవుని ఆత్మ మనకు సహాయపడుతుంది.

| ఏడు సూత్రములు | విస్తరణ | ఉదాహరణ | బోధకుని ప్రభావితమైన |
|---|---|---|---|
| 1 **ఆకాంక్ష** సువార్త కొరకు జీవితాన్ని సమర్పించుట దేవుని వాక్యము మన హృదయాలకు అర్థమయ్యే విధంగా ఉండాలని మనము కోరుకుంటాము. | తీవ్రమైన సమస్యలు ఏవీ దాచబడవు. దేవుడు మాట్లాడుచున్నాడు. జనులు ఏ విషయమైతే జాగ్రత్త కలిగివుంటారో ఆ విషయాలపై దేవుడు అధికారయుతంగా వ్యవహరిస్తున్నాడు. ఎందుకనగా మానవ జీవితం బాధలు, ఒంటరితనం అసహనం భయంలతో సాగుతుంది | ఆ మహిమ గుణాతిశయము లను బట్టి ఆయన మనకు అమూల్యములును, అత్యధిక ములులైన వాగ్దానములను అనుగ్రహించియున్నాడు. దురాశను అనుసరించుట వలన లోకమందున్న భ్రష్ట త్వమును ఈ వాగ్దానముల మూలముగా మీరు తప్పించు కొని, దేవ స్వభావమునందు పాలివారగునట్లు వాటిని అనుగ్రహించెను. (2 పేతురు 1:4) | దేవుని వాక్యం సమస్యలను పరిష్క రిస్తుంది. ప్రతీ పాఠము విద్యార్థుల అవసరములకు సంబంధించినదై ఉంటుంది. ఉపాధ్యాయుని బోధ ప్రతీ యొక్క హృదయాన్ని ఒప్పించే విధంగా ప్రభావితం చేయాలి. |
| 2. **ఉద్దేశ్యము** దేవుని ఎదుట పరిపూర్ణ ముగా జీవించుట దేవుని వాక్యము మనల్ని సంపూర్ణ ముగా, ఐశ్వర్యవంతుల్ని చేయును | కొలస్సీయులకు వ్రాసిన పత్రికనందు పౌలు "పరిపూర్ణమైన" అను మాటను పరిపూర్ణమైన క్రైస్తవ జీవితాలను వివ రించుటకు వాడెను. "ప్రతి మనుష్యుని క్రీస్తునందు సంపూర్ణు నిగా చేసి ఆయన ఎదుట నిలవబెట్ట వలెనని, సమస్త విధములైన జ్ఞానముతో మేము ప్రతి మనుష్యునికి బుద్ధిచెప్పుచు, ప్రతి మనుష్యునికి బోధిం చుచు ఆయనను ప్రకటించుచున్నాము". | పాఠ్యాంశము అంతం కాలేదు. కానీ ఇది ఒక సొరంగమువలె నుండి ప్రతి విద్యార్థిని మరియు గురువును దేవుని మహిమకర మైన సింహాసనం వద్దకు నడిపించుచున్నది. | దేవుని ఆత్మచే ప్రతీ బోధకుడు బోధింపబడుచున్నాడు. ప్రతీ గురువూ ఒక శిష్యుడే. |

| | | | |
|---|---|---|---|
| 3. **విధేయత**<br>దేవుని పాదముల యొద్దకు చేరుట.<br>మనల్ని బోధించడానికి దేవుని ఆత్మకు మనమె ప్పుడైతే లోబడుతామో అప్పుడే ఆయన బోధలను మనము గ్రహించగలము | రెండు విషయాలలో మనము దేవుని మీద ఆధారపడవలసియున్నది.<br>1. బోధకుని యొక్క ఉపదేశము దేవుడు కోరుకొనే విధముగా బోధించు టకు, కాపాడుటకు, నడిపించునట్లుగా ఉండాలి.<br>2. దేవుని ఆత్మద్వారా ఆయన పనిని నెరవేర్చే విధముగా విద్యార్థులు జీవించాలి | మట్టిలో నాటిన చిన్న విత్తనము నుండి దేవుడు అందమైన పుష్పమును సృష్టించగలడు | దేవుని సన్నిధిలో భయం కలిగియుండుట దేవుని మహిమను, శక్తిని, సత్యమును గూర్చి మత్రమే బోధకుడు ఉపదేశించ వలెను. ఒక దాసుని వలె మాత్రమే జీవించవలెను. దేవుడు దేనిని బయలు పరచునో దాని మాత్రమే బోధింపవలెను |
| 4. **ప్రార్థనాపూర్వకము**<br>విద్యార్థుల అవసరతలపై దృష్టి పెట్టుట ప్రార్థనా పూర్వ కముగా మనము దేవుని ఆత్మ మీద ఆధారపడితేనే ఆయన ఉద్దేశ్యాలను బయలు పరచును. | దేవుని వాక్యము నెరవేరునట్లు, మనము ఎప్పుడైతే ప్రార్థిస్తామో అప్పుడే దేవుడు తన క్రియలను శిష్యులపట్ల జరిగించును. దేవుడు తన ఆత్మను క్రుమ్మరించుటకు ఆయన సమర్థుడు ఆత్మ ఆయన యొద్ద నుండి వచ్చును. దుష్టుడు బంధింప బడును. | డి.ఎల్. మూడీ చికాగోలోని చాలా ఘోరమైన స్థలమునకు చేరి అక్కడి చెడ్డ వ్యక్తులను కలుసుకొనెను. అక్కడ వారి మధ్య గొప్ప పరిచర్యను జరిగించెను.<br>దర్శనము పరిచర్యను రూపీకరించును. | విద్యార్థి కేంద్రీకృతమైన బోధకుడు ఎప్పుడూ విద్యార్థులపట్ల జాగ్రత్త వహించును. తన మీదకన్నా విద్యార్థులమీదనే తన దృష్టిని ఉంచును అందువలననే మంచి పాఠ్యాంశంల ద్వారా విద్యార్థులను తీర్చిదిద్దును. |
| 5. **శ్రద్ధాయుక్తమైనది**<br>మన పరిసరాల విషయమై జగరూకులమై మరియు· యదార్థులై యుండవలెను. అన్ని విధాల, అన్ని సమయాలలో దేవుని ఆత్మ మనలను బోధించును. | అనేక విషయాలలో దేవుని ఆత్మ మనకు బోధించును అని మనమెప్పుడైతే గ్రహిస్తామో అప్పుడే ఆయన ఉపమాన ములను, సందేశంలను గ్రహించగలము. | పువ్వుల ద్వారా ఫలాలను దేవుడు ఏ విధంగా సృష్టిస్తున్నాడు లాంటి ప్రశ్నలు దేవుని ఆత్మ విషయమై ఆయన సృష్టి విషయమై మరింత ఆలోచించి దేవునిని ధ్యానించ డానికి ఉపకరిస్తాయి. | బోధకుడు తాను బోధించునపుడు, శిక్షణ ఇచ్చునపుడు ప్రజల యొక్క స్థితిగతులను కూడా ఎరిగి ఉండవలెను అతడు ఆలోచనపరుడై ఎల్లప్పుడూ దేవుని మీద ఆధారపడుతూఉండాలి. తాను ప్రజలకు ఏమి బోధించవలెనో దాని విషయమై దేవునియొద్ద సిద్ధపాటు కలిగిఉండాలి. ఎందుకంటే అతడు బోధించు బోధ దేవుని యొద్ద నుండి వచ్చును. |
| 6. **మార్పు నొందదగిన**<br>పరిశుద్ధ మార్పును గ్రహించుట.<br>దేవుని గూర్చిన లోతైన మర్మాలను తెలుసుకొన డానికి పరిశద్ధాత్మ సహా యము అవసరము | బోధకుడు తన బోధనా తీరును, తెలివి తేటలను ప్రదర్శించుట కాదుగానీ తన బోధద్వారా వినువారు క్రీస్తును పోలి నడుచువారిగా ఉండాలి. దేవునితో శక్తివంతమైన సంబంధము కావాలంటే ముందుగా మనము పరిశుద్ధ పరచబడాలి. | "నిశ్చయముగా నా ప్రభువైన యేసు క్రీస్తును గూర్చిన అతి శ్రేష్ఠమైన జ్ఞానము నిమిత్తమై సమస్తమును నష్టముగా ఎంచుకొనుచు న్నాను" (ఫిలిప్పీ 3 : 8,9). | దైవిక ఉద్దేశ్యములు<br>జ్ఞానము పంచుటయే చక్కని బోధకు చివరి పరీక్ష కాదని బోధకుడు గ్రహించాలి. సత్యము దేవునికి మానవునికి మధ్య లోతైన సంబంధ మును ఏర్పరచును. |
| 7. **ధ్యాన సహితమైన**<br>దేవుని వాక్యము ఫలము నిచ్చును.<br>దేవుని వాక్యంలో మనము నిలిచియుండటానికి, దానిని ధ్యానించడానికి దేవుని ఆత్మ మనకు సహాయ పడును. | దేవుని వాక్యమును ధ్యానించుట అనేది త్వరితగతిని చాలా కాలము నిలిచి యుండెడి ప్రభావమును చూపును. భవిష్యత్తు కొరకు చాలా సత్యములు భద్రపరచబడినవి. ధ్యానమనేది మన మనస్సులో ఒక విత్తనములాంటిది. తగిన సమయంలో దేవుని ఆత్మ దానిని ఫలింపజేయును. | సమ్సోను విషయమును ధ్యానించునపుడు అతని "బలము"ను గూర్చి తెలుసుకొనగలము. అదే విధంగా కీర్తన 62లో దేవుని యొక్క బలమును గూర్చి వ్రాయబడినది. | దేవుని వాక్యముతో నింపబడుట దేవుని వాక్యము ఇంకను నెరవేరలేదు అని బోధకుడు భయపడనవరం లేదు దేవుని వాక్యమును మనము లోతుగా ధ్యానించునపుడు దేవుని యొక్క గొప్ప ఉద్దేశ్యంలు తప్పక నెరవేరునని మనం గ్రహించగలము. |

# దేవుని వాక్యము వైపు తిరుగుట

"దైవజనుడు సన్నద్ధుడై ప్రతి సత్కార్యమునకు పూర్ణముగా సిద్ధపడి యుండునట్లు దైవావేశము వలన కలిగిన ప్రతి లేఖనము,
ఉపదేశించుటకును,
ఖండించుటకును తప్పు దిద్దుటకును,
నీతియందు శిక్ష చేయుటకును
ప్రయోజనకరమై యున్నది."
( 2 తిమోతి 3 : 16-17)

## శిష్యరికపు ఉద్దేశ్యములు

| | |
|---|---|
| "ప్రతి లేఖనము" | మూలాధారము<br>బైబిల్ గ్రంథంనందలి 66 పుస్తకములు దేవుడు మనకు సహాయం చేయుటకు మనము పాటించవలసిన సూచనల నుండి తొలగిపోకుండా సహకరించును. |
| "దైవావేశము వలన కలిగిన" | భావార్థము<br>మనము లేఖనాలను సరిగా అర్థం చేసుకొని అనుసరించినట్లయితే దేవునితో మన సంబంధం చక్కగా ఉంటుంది. అని మనం గ్రహించాలి. దేవుడు తన పరిశుద్ధాత్మ ద్వారానే క్రియలను జరిగించును. |
| "ఉపదేశించుటకు" | ఉద్దేశ్యము<br>దేవుని వాక్యము ముఖ్యముగా 4 విధాలుగా సహకరించును<br>సిద్ధాంత పూర్వక సత్యము. లోకమును గూర్చి, దేవుని గూర్చి సరిగా ఆలోచన కలిగివుండుట, మొదలైనవి. |
| "ఖండించుటకును" | మన దురాలోచనలే మన మీద నేర స్థాపన చేయును. |
| "తప్పు దిద్దుటకును" | మనలో స్థిరత్వమును కలుగజేయుట |
| "నీతి యందుశిక్ష చేయుటకును" | మీరు కలవరపడక దేవుని మార్గముల యందు నడుచుచు ఆయన సత్యములో సురక్షితముగా జీవించుడి. |
| సన్నద్ధత | ఉద్దేశ్యము :<br>మనముజ్ఞానము కలిగి దేవుని ప్రజలు కావడానికి ఆయన మాట మాత్రము చాలును. |
| సిద్దబాటు | దేవుడు మన జీవితాల ద్వారా ఆయన కార్యములను జరిగించుటకై దేవుని వాక్యము మనలను సిద్ధపరుచును. |

# దేవుని వాక్యమును సంబంధీకరించుట


## బైబిలు గ్రంధము నందు దేవుని సత్యమును ఏ చిహ్నముతో పోల్చెను?

ప్రకటన 1 : 16 :- ఆయన తన కుడిచేత ఏడు నక్షత్రములను పట్టుకొని యుండెను. ఆయన నోటి నుండి రెండంచులు గల వాడియైన ఖడ్గమొకటి బయలు వెడలుచుండెను



ఎఫెస్సీ 6 : 17 : మరియు రక్షణయను శిరస్త్రాణమును, దేవుని వాక్యమును ఆత్మ ఖడ్గమును ధరించుకొనుడి

లేఖనములలో "ఖడ్గమును" దేవుని వాక్యమును వివరించుటకు వాడబడెను. మనము నీతిమంతులమైతే దేవుని వాక్యము ఒక తలదిండువలె మనకు అనిపించవచ్చు. నిజానికి మనము పోరాడునపుడు తల దిండుతో పోరాడము కానీ ఖడ్గమును మాత్రమే ఉపయోగించుదము




**దేవుని వాక్యము తల దిండువలె సున్నితముగా ఉండదు. కానీ దేవుని వాక్యము ఖడ్గము వంటిది.**

"ఎందుకనగా దేవుని వాక్యము సజీవమై బలముగలదై రెండంచులు గల ఎటువంటి ఖడ్గము కంటెను వాడిగా ఉండి, ప్రాణాత్మలను కీళ్లను మూలుగును విభజించునంతమట్టుకు దూరుచు, హృదయము యొక్క తలంపులను ఆలోచనలను శోధించుచున్నది" ( హెబ్రీ 4 : 12)



దేవుని వాక్యము తలదిండువలె సున్నితముగా ఉండదు. కానీ దేవుని వాక్యము ఖడ్గము వంటిది.



ఒరలో నుండి ఖడ్గము బయటకు తీయబడినది. అంటే అక్కడ ఏదో సంభవించును అని అర్థం. దేవుని వాక్యము మన హృదయంలలో చొచ్చుకొని పోయినప్పుడు గొప్ప అనుభవములతో మనలను నింపును.

# దేవుని వాక్యపు సంబంధము.

దేవుని వాక్యమును గూర్చి మనము ధ్యానిస్తున్నాము అంటే దేవుని పరిశుద్ధ వాక్కు మన జీవితాల మీద ప్రభావము చూపుతున్నది అని అర్థం. మనము తెలుసుకోవలసిన రెండు సమస్యలు కలవు. ఆ రెండు ఒకే సమస్యను కలిగివున్నవి.

**1. నిజమా ? (సందేహించువాడు)**

వారి జీవితంలకు దేవుని వాక్యము మరుగుచేయబడినది. వారు దేవునినిగానీ లేఖనములనుగానీ నమ్మరు. అసత్యము దేవుని నుండి, దేవుని వాక్యము నుండి వారిని దూరము చేయుచున్నది.




**2. సంబంధమైనదా ? ( సంశయించువాడు)**

దేవుని వాక్యము వీరి హృదయంలకు మరుగుచేయబడింది. ఇలాంటి క్రైస్తవులు లేఖనముల పట్ల నమ్మిక ఉంచరు. వారు తమ సమయంను ధనమును సంపాదించుటలోను, స్నేహితులను సంపాదించుటలోను వ్యర్థంగా గడిపెదరు. దేవుని వాక్యమనే ఖడ్గమును ఒరలోనే ఉండుటకు వారి అవిశ్వాసమే కారణము

మనల్ని మనము పరిశోధన చేసినట్లయితే దేవుని వాక్యము మన ఆత్మను, జీవితంను ఏ విధంగా ప్రభావితం చేస్తున్నదో గ్రహించగలము.




నూతన జీవితమునకు
తిరిగి
జన్మించుట



"నేను
ఏ విధంగా
మార్పుచెందాను ?"
అనేదే ప్రశ్న

దేవుని ప్రేమ మారనిది అని మనము గ్రహించాలి అయితే మన స్వార్థపూరితమైన ఆలోచనలు, క్రియల వలన దోషులముగా మిగిలిపోవుచున్నాము. మనముఈ లోక రీతిగానే జీవించుచున్నాము. కానీ దేవుని మార్గములను వెదకుట లేదు.

రోమా 3 : 10-12 "ఇందును గూర్చి వ్రాయబడినదేమనగా నీతిమంతుడు లేడు, ఒక్కడును లేడు గ్రహించువాడెవడును లేడు. దేవుని వెదుకువాడెవడును లేడు. అందరును త్రోవ తప్పి ఏకముగా పనికిమాలిన వారైరి. మేలు చేయువాడు లేడు, ఒక్కడైనను లేడు."

